డిఎల్‌డిఒలదే బాధ్యత

- గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణ అప్పగింత
- కలెక్టర్లకు కమశిక్షణ చర్యల నివేదికలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలన్నిటినీ నిరంతరం మానిటరింగ్ చేసే బాధ్యతను డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ (డిఎల్‌డిఒ)లకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఇటీవల కాలంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే సిబ్బందిపై అక్కడక్కడా ఎసిబి దాడులు చేయడం, సర్వీసులకు వసూలు చేసిన నగదును సకాలంలో ప్రభుత్వ ఖాతాల్లో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుంటున్న సందర్భాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. కొందరు ఉద్యోగులపై ఆశాఖ చర్యలు తీసుకోగా, మరికొందరికి నోటీసులు జారీ చేసింది. ఇదే విధంగా సిబ్బంది వ్యవహారశైలి నడిస్తే రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థ పట్ల నమ్మకం సన్నగిల్లే అవకాశాలుంటాయని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో సచివాలయాలపై మానిటరింగ్ నిత్యం ఉండేందుకు డిఎల్‌డిఒలకు బాధ్యతలు అప్పజెప్పాలని జివిడబ్ల్యువి, విఎస్‌డబ్ల్యుఎస్ శాఖ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డిఎల్‌డిఒలకు అదనపు బాధ్యతలు కల్పించింది. ఇకపై డిఎల్‌డిఒలు సంక్షేమ పథకాల అమలు తీరును డివిజన్ స్థాయిలో మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. జగనన్న తోడు, వైఎస్ఆర్ బీమా, సంక్షేమ పథకాలు కేలండరు సక్రమంగా అమలయ్యేలా డిఎల్‌డిఒలు పర్యవేక్షించాల్సి ఉంటుంది. సిబ్బందిపై అవినీతి ఆరోపణలు, క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వీలుగా నివేదికలను డిఎల్‌డిఒలు ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేయాల్సి ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించడంతోపాటు అక్కడ జరుగుతున్న లోపాలను ఎప్పటికప్పుడు నోడల్ ఆఫీసర్స్, మండల స్థాయిలో స్పెషల్ ఆఫీసర్స్, నివేదికలన్నింటినీ పిఎంయు ఇన్‌స్పెక్షన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజూ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్‌ను, వలంటీర్ల అటెండెన్స్ రెండు వారాలకు ఒకసారి పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతి బుధవారం మండల స్థాయి, మున్సిపల్ కమిషనర్లతో డిఎల్‌డిఒలు సమీక్షా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. వీటితోపాటు కోర్టుకు సంబంధించి ప్రభుత్వ అడ్వకేట్లు అడిగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా లీగల్ ఆఫీసర్లను సమన్వయం చేసుకుంటూ డిఎల్‌డిఒలు ముందుకు సాగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొత్తమ్మీద గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలన్నీ డిఎల్‌డిఒ పర్యవేక్షించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

చంద్రబాబు బెయిల్ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈ నెల 22కు వాయిదా వేయాలని సిఐడి వినతిని తోసిపుచ్చింది. తదుపరి విచారణ సమయంలో వాదనలు వినిపించాల్సిందేనని సిఐడిని జస్టిస్ టి మల్లికార్జునరావు తేల్చి చెప్పారు. ఇదే కేసులో అనారోగ్య కారణాలతో చంద్రబాబుకు హైకోర్టు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలనే పిటిషన్‌ను శుక్రవారం మరోసారి విచారణకు వచ్చింది.

గిర్‌రాజ్‌సింగ్‌కు టికెట్ ఎలా కేటాయిస్తారు?

- రాజస్థాన్‌లో దళిత సంఘాల ఆగ్రహం
- ప్రధానికి, బిజెపికి బహిరంగ లేఖ
- దళిత ఇంజినీర్‌పై
  కొన్నినెలల క్రితం దాడికి దిగిన గిర్‌రాజ్

జైపూర్: రాజస్థాన్‌లో బీజేపీ తీరు అక్కడి దళితులకు ఆగ్రహాన్ని తెప్పించాయి. ధోల్‌పూర్‌లోని బారీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించడంతో గిర్‌రాజ్ సింగ్ మలింగను బీజేపీ అక్కున చేర్చుకున్నది. ఆయనకు టికెట్ కేటాయించింది. ఇది ఇప్పుడు అక్కడి దళిత సంఘాలలో ఆగ్రహానికి కారణమైంది.

దళిత ఇంజినీర్‌పై దాడి

2022, మార్చి 28న రాజస్థాన్ పవర్ బోర్డ్‌లో ఇంజినీర్‌గా పనిచేస్తున్న హర్షాధిపతి (28)పై వాల్మీకిపై మలింగ దారుణంగా దాడికి పాల్పడ్డాడు. ఒక గ్రామానికి విద్యుత్ సరఫరాను నిలిపివేశారని ఆరోపిస్తూ మలింగ, ఆయన అనుచరులు హర్షాధిపతిని కుల దూషణలతో రాడ్‌లు, కర్రలతో కొట్టారు. ఇంజినీర్‌కు తగిలిన గాయాలను వివరిస్తూ దళిత సంఘాలు ఇప్పుడు మోడీ, బీజేపీకి బహిరంగ లేఖ రాశాయి. దాడి ఫలితంగా బాధితుడి 22 ఎముకలు విరిగిపోయాయనీ, అతను దాదాపు చనిపోయాడనీ, ఏడాదిన్నరకు పైగా అతను ఇప్పటికీ ఆసుపత్రిలో ఉన్నాడని వివరించాయి.

'దళితులపై బిజెపికి ఉన్న ప్రేమ ఇదేనా?'

ఈ విషయంలో కాంగ్రెస్ సైతం ఆరోపణల దాడి పెంచింది. మలింగకు రాష్ట్రంలో గూండాయిజంతో సంబంధం ఉన్నదని ఆరోపించింది. ఈ ఎన్నికల్లో ఆయనకు టికెట్ కేటాయించవద్దని తెలిపింది. " నడ్డా జీ, మోడీ జీ, దళిత-వాల్మీకులపై బిజెపికి ఉన్న ప్రేమ ఇదేనా? మలింగాను పార్టీలోకి బిజెపి స్వాగతించిన తీరుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాం. రాజస్థాన్‌లోని మీ పార్టీకి చెందిన బాధ్యతాయుతమైన నాయకులు ఈ అంశంపై మాట్లాడిన తీరు, గిర్‌రాజ్ సింగ్ మలింగను విమర్శించిన తీరు నిందితులకు శిక్ష పడుతుందనే ఆశను కలిగించింది. కానీ, దళిత అఘాయిత్యాలకు పాల్పడిన వ్యక్తిని చూసి మేము షాక్ అయ్యాము. ఎంతో ఆర్భాటంగా, ఆనందంతో బీజేపీలోకి తీసుకున్నారు. ఆ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మిఠాయిలు పంచి, మలింగకు లడ్డూలు తినిపించి స్వాగతం పలికారు" అని దళిత సంఘాలు ఆవేదనను వ్యక్తం చేశాయి. రచయిత, దళిత హక్కుల కార్యకర్త భన్వర్ మేఘవంశీ మాట్లాడుతూ.. బీజేపీ దళిత హింసను ఎన్నికల అంశంగా మారుస్తుందన్నారు. "కాంగ్రెస్ మా డిమాండ్‌ను విని, మలింగకు అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది. అది ఎన్నికలలో వారిని దెబ్బతీసినప్పటికీ.. మేము వారి సూత్రప్రాయ వైఖరిని స్వాగతించాము. కానీ ఈ సంఘటనల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాము "అని మేఘవంశీ అన్నారు.



బయోజెనోమిక్స్‌తో యుఎస్‌వి భాగస్వామ్యం

బెంగళూరు : దేశంలో మధుమేహంతో బాధపడుతున్న వారి కోసం తొలిసారి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్ అయినా ఇన్సూక్విక్ విడుదల కోసం బయోజెనోమిక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు యుఎస్‌వి ప్రయివేటు లిమిటెడ్ వెల్లడించింది. మధుమేహం ఉన్నవారి చికిత్స అవకాశాలను ఇది మెరుగుపరుస్తుందని పేర్కొంది. ఇన్సూక్విక్ 100 శాతం భారత్‌లో తయారు చేయబడిందని పేర్కొంది. దేశంలో 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారని అంచనా.

స్థిరాస్తుల స్వాధీనతా ప్రకటన

ICICI Bank

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

డిమాండ్ నోటీసు

క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: క్రిష్ణ జిల్లా, నందిగామా టౌన్ మరియు మండలం, డోర్ నెం.27-81/1 లోగల అసెస్‌మెంట్ నెం.1145012730, ఆర్.ఎస్.నెం.523 లోగల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా సైట్ యొక్క 96.8చ.గ.ల విస్తీర్ణం. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతోసహా. సరిహద్దులు: తూర్పు: గంజి అంకులు మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: బజార్, పడమర:బజార్, ఉత్తరం: పందిపోటు మహాలక్ష్మి ఆస్తి.

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్13(2) క్రింద నోటీసు జారీతేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 11-11-2023, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: సుప్రియ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ పైన, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002.
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010.
(రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన
దీ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే దీ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ...

బహిరంగ ప్రకటన - ఆస్తుల వేలం మరియు అమ్మకం

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం

బిడ్/టెండరు పత్రంలో ఇన్‌కార్పొరేట్ నియమాలు& నిబంధనలు ప్రాతిపదికన ఉంటుంది. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏదేని/అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలు కలిగియుంటారు. ఈ ప్రకటనను ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8& 9 క్రింద 30 రోజుల ప్రకటనగా కూడా భావించవలెను.

తేది: 11.11.2023
ప్రదేశం: గుంటూరు
సం/-
అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, సిఐఎన్-యు65999ఎంహెచ్2002పిఎల్‌సి134884,. వెబ్‌సైట్: www.arcil.co.in
రిజిస్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: +91-2266581300,
బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నం.207, భువన టవర్స్, సిఎంఆర్ ఎక్స్‌క్యూసివ్ పైన, ఎస్.డి.రోడ్డు, ప్యాట్నీ, సికింద్రాబాద్-500003.

IKF Finance Limited

IKF FINANCE
Regd. Off.: #40-1-144, Corporate Center, M.G. Road, Vijaywada - 520010
CIN: U65992AP1991PLC012736 **Phone**: 91-866-2474644 **Fax**: 91-866-2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com

Standalone Financial Results for the Quarter and Half Year Ended September 30, 2023

Rs. in Lacs

Sl. No.	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		September 30, 2023 (Reviewed)	June 30, 2023 (Reviewed)	September 30, 2022 (Reviewed)	September 30, 2023 (Reviewed)	September 30, 2022 (Reviewed)	March 31, 2023 (Audited)
1	**Revenue from operations**						
	(a) Interest income	9850.07	8,857.09	6308.75	18,707.16	12,312.77	28,401.52
	(b) Fees and commission income	176.93	12.72	67.08	189.65	82.94	240.36
	Total revenue from operations	**10,027.00**	**8,869.81**	**6,375.83**	**18,896.81**	**12,395.71**	**28,641.88**
2	Other income	3.05	2.56	2.11	5.61	4.28	17.80
3	**Total income (1 + 2)**	**10,030.05**	**8,872.37**	**6,377.94**	**18,902.42**	**12,399.99**	**28,659.68**
4	**Expenses**						
	(a) Finance costs	5143.03	4,853.15	3334.32	9,996.18	6,398.15	15,402.63
	(b) Impairment on financial instruments	417.23	235.56	276.09	652.79	487.56	539.85
	(c) Employee benefits expenses	1670.09	1,614.93	1011.38	3,285.01	1,837.16	4,297.44
	(d) Depreciation, amortization and impairment	79.39	69.48	65.14	148.87	128.75	264.23
	(e) Others expenses	538.04	439.59	328.95	977.63	617.81	1,424.80
	Total expenses	**7,847.78**	**7,212.71**	**5,015.88**	**15,060.48**	**9,469.43**	**21,928.95**
5	**Profit before tax (3 - 4)**	**2,182.27**	**1,659.66**	**1,362.06**	**3,841.94**	**2,930.56**	**6,730.73**
6	Tax expenses						
	(a) Current tax	574.82	550.64	378.50	1,125.46	797.17	1,461.47
	(b) Deferred tax	-20.47	-123.66	-30.06	-144.14	-43.14	255.84
	(c) Adjustment of tax relating to earlier periods	9.06	-0.27	0.00	8.79	0.00	12.91
7	**Net Profit for the period (5 - 6)**	**1,618.86**	**1,232.95**	**1,013.62**	**2,851.83**	**2,176.53**	**5,000.51**
8	**Other comprehensive income**						
	(A) Items that will not be reclassified to profit or loss						
	(a) Remeasurements of the defined benefit plans	7.34	-10.41	-9.92	-3.07	4.58	13.18
	(b) Income tax relating to items that will not be reclassified to profit or loss	-1.85	2.62	2.50	0.77	-1.15	-3.32
9	**Total Comprehensive Income (7 + 8)**	**1,624.35**	**1,225.16**	**1,006.20**	**2,849.53**	**2,179.96**	**5,010.37**
10	**Earnings per Share (Rs) (Face Value of Rs.10/- each)**						
	- Basic (Not Annualised)	**2.46**	**1.91**	**1.92**	**4.33**	**4.13**	**9.31**
	- Diluted (Not Annualised)	**2.46**	**1.91**	**1.92**	**4.33**	**4.13**	**9.31**

Note
1. The above is an extract of the detailed format of Quarter and Half Year ended September 30,2023 financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter and Half Year ended September 30, 2023 Financial results are available on the websites of the Stock Exchange(s) and the Company's Website www.ikffinance.com
2. The above financial results are reviewed and recommended by the Audit Committee and have been approved by the Board of Directors of the Company at their meeting held on November 10,2023.
3. Previous period figures have been regoruped/ reclassified wherever required.

Place :Hyderabad
Date : November 10, 2023

For and on behalf of the Board of Directors
Vasumathi Devi Koganti
Managing Director

IKF Home Finance Limited

IKF Home Finance
Regd. Off.: 40-1-144, 1st Floor,Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 **Phone:** 866+2474644, 2474633 **Fax:** 0866+2485755
Email: cs@ikfhomefinance.com **Web**: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED SEPTEMBER 30, 2023

(Rupees in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		30-Sep-23 (Unaudited)	30-Jun-23 (Unaudited)	30-Sep-22 (Unaudited)	30-Sep-23 (Unaudited)	30-Sep-22 (Unaudited)	31-Mar-23 (Audited)
1.	Total Income from Operations	2,744.30	3,124.71	2,340.45	5,869.01	3,794.69	8,878.54
2.	Net Profit/(Loss) for the period (before Tax and Exceptional items)	196.18	977.22	556.45	1,173.40	709.61	1,437.77
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	196.18	977.22	556.45	1,173.40	709.61	1,437.77
4.	Net Profit / (Loss)for the period after tax (after Exceptional items)	145.12	739.69	405.97	884.81	544.68	1,071.61
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax)and Other Comprehensive Income (after tax)]	180.00	754.55	405.97	934.55	544.68	1,129.72
6.	Paid up Equity Share Capital	6,440.42	6,335.42	4,659.64	6,440.42	4,659.64	6,214.32
7.	Reserves (excluding Revaluation Reserve)	9,040.92	8,860.93	4,458.46	9,040.92	4,458.46	8,106.38
8	Net worth	15,481.34	15,196.35	9,118.10	15,481.34	9,118.10	14,320.70
9	Outstanding Debt	63,656.07	54,247.65	52,387.60	63,656.07	52,387.60	52,387.60
10	Outstanding Redeemable Preference Shares	-	-	-	-	-	-
11.	Debt Equity Ratio	4.11	3.57	5.75	4.11	5.75	3.66
12.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) -						
	1. Basic: (Rs)	0.23	1.17	0.87	1.39	1.17	2.18
	2. Diluted: (Rs)	0.23	1.17	0.87	1.39	1.17	2.18
13.	Capital Redemption Reserve	-	-	-	-	-	-
14.	Debenture Redemption Reserve	-	-	-	-	-	-
15.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA	NA	NA
16.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA	NA	NA

Note
a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 and 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.
b) For the items referred in sub-clauses (a), (b), (d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e. BSE Limited and can be accessed at www.bseindia.com.
c) The previous year / period figures have been regrouped/reclassified whenever necessary to confirm to the current financial period figures.

Place : Hyderabad
Date : 09-Nov-23

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979

© Copyright 2023, 2022 - Prajasakti Telugu Daily, All Rights Reserved